
Digital, tmedia.net.in
# టీ-మీడియా
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 200
సంచిక : 308
పేజీలు : 3
GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN
బుధవారం, జులై 29, 2026

## ఏదులపురం మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాల జోరు

**-నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులు!**



**టి మీడియా, జూలై 28,**

**ఖమ్మం రూరల్:** ఏదులపురం మున్సిపాలిటీజులై 28 ,మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలు, అనధికారిక వ్యాపార సముదాయాల ఏర్పాటు యధేచ్ఛగా సాగుతున్న నిబంధనలను తుంగలో తొక్కుతూ కొందరు ప్రైవేటు యాజమాన్యం స్కూల్ పై అదనంగా మరో అంతస్తు నిర్మిస్తున్న అధికారులు మాత్రం చూసీచూడనట్లు

3లో

# ఆరోగ్యశ్రీ పేరుతో దోపిడీ?

**-వశిష్ట ఆస్పత్రిపై బాధిత కుటుంబం ఆరోపణలు**

## వైద్య నిర్లక్ష్యంతో ప్రాణం బలి?




**టీ మీడియా, జులై 28 ,ఖమ్మం:**

**ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచిత వైద్యం అందిస్తామని చెప్పి రోగి నుంచి డబ్బులు వసూలు చేయడమే కాకుండా, అత్యవసర పరిస్థితిలో సరైన వైద్య సేవలు అందించకపోవడం వల్ల ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడని బాధిత కుటుంబం తీవ్ర ఆరోపణలు చేస్తోంది. ఈ ఘటన ఖమ్మం నగరంలోని వశిష్ట మల్టీ స్పెషాలిటీ క్రిటికల్ కేర్ ఆస్పత్రిలో చోటుచేసుకుందని బాధితులు పేర్కొన్నారు. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... రూరల్ మండలం తల్లంపాడు గ్రామంలోని నరసింహపురానికి చెందిన మిరియాల కొండలరావు (60) వెన్నెముకలో జ5, జ6 ఎముకలు పెరగడంతో శస్త్రచికిత్స కోసం ఈ ఏడాది మే 30న వశిష్ట ఆస్పత్రిలో చేరారు. జూన్ 3న న్యూరో సర్జన్ డాక్టర్ పి. నాగేంద్ర శస్త్రచికిత్స నిర్వహించగా, జూన్ 11న ఆరోగ్యశ్రీ కింద డిశ్చార్జ్ చేశారు.**

అయితే అదే రోజు సాయంత్రం కొండలరావు ఆరోగ్యం ఒక్కసారిగా విషమించిందని, అత్యవసర వైద్య సేవలు అవసరమైన సమయంలో సంబంధిత నిపుణులైన వైద్యులు అందుబాటులో లేకపోవడంతో పరిస్థితి మరింత దిగజారిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఊపిరితిత్తుల్లో ద్రవం అధికంగా చేరినప్పటికీ పల్మనాలజీ వైద్యుడు లేకపోవడం వల్ల సకాలంలో చికిత్స అందలేదని వారు వాపోయారు.

దీంతో రోగి కుమారుడు మిరియాల నాగేశ్వరరావు వెంటనే మమత ఆస్పత్రికి తరలించగా, అక్కడి వైద్యులు అత్యవసర చికిత్స అందించినప్పటికీ పరిస్థితి అదుపులోకి రాక జూన్ 22న కొండలరావు మృతి చెందినట్లు తెలిపారు. “ఇది సహజ మరణం కాదు... వైద్య నిర్లక్ష్యమే కారణం” అంటూ బాధిత కుటుంబం ఆవేదన వ్యక్తం చేస్తోంది. తండ్రి మృతికి కారణమైన వశిష్ట ఆస్పత్రి యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి , జిల్లా కలెక్టర్, ఆరోగ్యశ్రీ అధికారులు, అలాగే ఖమ్మం రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

ఇంకా ఒక సంచలన ఆరోపణను కూడా కుటుంబ సభ్యులు చేశారు. ఆరోగ్యశ్రీ కింద పూర్తి ఉచిత వైద్యం అందుతుందని చెప్పి కూడా ఆస్పత్రి యాజమాన్యం ?20,000ను ఫోన్‌పే ద్వారా వసూలు చేసిందని ఆరోపించారు. అనంతరం ఈ విషయంపై ఆరోగ్యశ్రీ అధికారులు వివరణ కోరగా, “రోగి ఫోన్‌పే ద్వారా డబ్బులు చెల్లించి, అదే మొత్తాన్ని నగదు రూపంలో తిరిగి తీసుకున్నారు” అంటూ ఆస్పత్రి యాజమాన్యం తప్పుడు సమాధానం చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేసిందని బాధితులు ఆరోపించారు.

**ప్రజల ప్రాణాలతో వ్యాపారం చేస్తున్నారా?**

ఆరోగ్యశ్రీ వంటి ప్రజల ప్రాణాలను కాపాడే సంక్షేమ పథకాన్ని కొందరు ప్రైవేట్ ఆస్పత్రులు ఆదాయ వనరుగా మార్చుకుంటున్నారనే విమర్శలు ఈ ఘటనతో మరోసారి బలపడుతున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో నిపుణులైన వైద్యులు లేకపోవడం, ఉచిత వైద్యం పేరుతో డబ్బులు వసూలు చేయడం, అనంతరం బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నం చేయడం వంటి ఆరోపణలు నిజమైతే ఇది అత్యంత తీవ్రమైన విషయం.


ప్రభుత్వం తక్షణమే స్పందించాలి

ఈ ఘటనపై జిల్లా యంత్రాంగం, ఆరోగ్యశాఖ, ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. ఆరోపణలు నిజమని తేలితే సంబంధిత ఆస్పత్రి యాజమాన్యం, బాధ్యులైన వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.




## ఆరుతడి పంటలను సాగు చేపట్టాలి

**-మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**టీ మీడియా, జులై 28 ,ఖమ్మం:**రైతులకు శాస్త్రీయ వ్యవసాయ విజ్ఞానాన్ని చేరవేయడంలో “రైతు నేస్తం” కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తోందని వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో నిర్వహిస్తున్న ‘రైతు నేస్తం’ 100వ ఎపిసోడ్ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ రఘునాథపాలెం మండలంలోని రైతు వేదికలో పాల్గొని, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అందించిన శాస్త్రీయ వ్యవసాయ సూచనలను వీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి రైతులకు పలు సూచనలు చేశారు. ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను రైతులు సాగు చేయాలని అన్నారు. రైతులకు ఎరువులు సకాలంలో అందించేందుకు ప్రభుత్వం ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యత ఇస్తూ ఉద్యాన పంటలు, ఆయిల్ పామ్ సాగును మరింత విస్తరించాలని పిలుపునిచ్చారు. ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులు మంచి ఆదాయం పొందుతున్నారని, ఆయిల్ పామ్ తోటల్లో జాజి, మిరియాలు, కోకో వంటి అంతర పంటలను సాగు చేసి అదనపు ఆదాయం పొందవచ్చని వివరించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నీటి యాజమాన్యం, సమగ్ర పంట సంరక్షణ పద్ధతులను రైతులు అవలంబించాలని సూచించారు. భూగర్భ జలాల స్థితిని ప్రతిరోజూ రైతులకు తెలియజేసి, ఆ సమాచారాన్ని వ్యవసాయ ప్రణాళికలో వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆనతరం రైతు వేదిక లో ఏర్పాటు చేసిన విత్తన మేళా ను కలెక్టర్ దివాకర టిఎస్ పరిశీలించారు. అక్కడ రైతులకు ప్రస్తుత పరిస్థితులు, ప్రత్యామ్నాయ పంటల సాగు, ఎల్ నినో ప్రభావం వివరించారు. ఈ సందర్భంగా




## సొత్తు రికవరీపై ప్రత్యేక దృష్టి..

### -సీసీఎస్‌కు పోలీస్ కమిషనర్ ఆదేశాలు

**టీ మీడియా,జూలై 28, ఖమ్మం,:** నేరాల గుర్తింపు విషయంలో సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్) మరింత సమర్థవంతంగా పని చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు. మంగళవారం నగరంలోని సెంట్రల్ క్రైమ్ స్టేషన్‌ను సందర్శించిన ఆయన, నేరాలు, దొంగతనాలు, దోపిడీలు తదితర కేసుల ఛేదనలో దర్యాప్తు అధికారులకు అందిస్తున్న సహాయాన్ని పరిశీలించారు.అలాగే పాత నేరస్థుల కదలికలకు సంబంధించి ముందస్తు సమాచార సేకరణలో సీసీఎస్ పోలీసుల పనితీరును స్వయంగా సమీక్షించారు. నేరాల నియంత్రణలో సమాచార సేకరణ, విశ్లేషణ మరింత సమర్థంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, నేరాల ఛేదనలో కీలక పాత్ర పోషించే సీసీఎస్‌ను మరింత పటిష్ఠం చేసేందుకు అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. ముఖ్యంగా ప్రాపర్టీ రికవరీపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.వివిధ రకాల నేరాల నియంత్రణలో అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని ఆయన పేర్కొన్నారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.దర్యాప్తు మరింత సమర్థంగా సాగేందుకు ప్రత్యేక క్రైమ్ బృందాల ఏర్పాటుపై దృష్టి పెట్టాలని అధికారులకు ఆదేశించారు. పాత నేరస్థుల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచి, నేరాల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.



## వివాదాస్పద భూములపై క్షేత్రస్థాయి విచారణ

### కలెక్టర్‌కు నివేదిక : తహశీల్దార్ మద్దినేని మురళి

**టీ మీడియా,జూలై 28, దమ్మపేట :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలోని దమ్మపేట మండల పరిధి నల్లకుంట గ్రామంలో సర్వే నంబర్ 273/1లో ఉన్న వివాదాస్పద భూములను మంగళవారం దమ్మపేట తహశీల్దార్ (అండర్ ట్రైనీ డిప్యూటీ కలెక్టర్) మద్దినేని మురళి రెవెన్యూ సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ భూముల యాజమాన్య హక్కులకు సంబంధించి ఇటీవల జిల్లా కలెక్టర్ కార్యాలయానికి అందిన దరఖాస్తుల నేపథ్యంలో, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టారు.అధికారులు భూమిని పరిశీలించేందుకు వస్తున్నారన్న సమాచారంతో దమ్మపేట మండల కేంద్రానికి చెందిన పలువురు రైతులు విచారణ స్థలానికి చేరుకున్నారు. దశాబ్దాలుగా ఈ భూములను గట్ల సర్వేశ్వరరావు, మళ్లా కమల, జంగాల వెంకటేశ్వరరావు, సీనియర్ జర్నలిస్టు గోళ్ళ వెంకటేశ్వర్లు, గోళ్ళ సీతారావమ్మ, బొగ్గం శివ, బొగ్గం గ్రేసుమణి తదితరులు సాగు చేస్తున్నారని, వారే అసలు హక్కుదారులని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.సాగులో ఉన్న రైతులు తమ వద్ద ఉన్న న్యాయపరమైన పత్రాలు, సంబంధిత రికార్డులను కూడా అధికారులకు సమర్పించారు.క్షేత్రస్థాయిలో భూమిని పరిశీలించి, రైతులు అందజేసిన పత్రాలను స్వీకరించిన అనంతరం తహశీల్దార్ మద్దినేని మురళి మాట్లాడుతూ, భూమికి సంబంధించిన అన్ని వివరాలను నమోదు చేశామని తెలిపారు. రైతులు సమర్పించిన పత్రాలతో పాటు ఇరువర్గాల రికార్డులను పారదర్శకంగా పరిశీలించి, వాస్తవాలతో కూడిన సమగ్ర నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేస్తామని స్పష్టం చేశారు.

## పనులను త్వరితగతిన పూర్తి చేయాలి



### -జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**టీ మీడియా,జూలై 28,ఖమ్మం రూరల్:**ప్రజలకు అందుబాటులో ఒకే ప్రాంగణంలో అన్ని ప్రభుత్వ శాఖలు, సకల సౌకర్యాలతో మండల కార్యాలయాల సముదాయ భవన నిర్మాణ పనులను వేగిరంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. మంగళవారం పాలేరు నియోజకవర్గం వరంగల్ క్రాస్ రోడ్ తరుణీహాట్ వద్ద నిర్మిస్తున్న ఖమ్మం రూరల్ మండల సమీకృత కార్యాలయాల సముదాయం పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిం2 అంతస్తుల ఆధునిక భవనంగా చేపట్టిన కార్యాలయాలకు కేటాయించిన రూమ్ ల పనులు నాణ్యత ను క్షుణ్ణంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. నిర్మాణ పనులలో ఏలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయాలని, నిర్ణీత గడువు లోగా ప్రజలకు అందుబాటులోకి వచ్చే విధంగా ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి, జిల్లాలో చేపట్టిన మొదటి మండల సమీకృత కార్యాలయాల సముదాయం కాబట్టి ఇది వేగంగా పనులను చేయాలని తెలిపారు.

ఈ సమీకృత కార్యాలయ సముదాయం ద్వారా ఏదులాపురం మున్సిపాలిటీ, రెవెన్యూ, పంచాయతీరాజ్, వ్యవసాయ, ఉద్యానవన, విద్యుత్, విద్యాశాఖ, శిశు సంక్షేమం, రిజిస్ట్రేషన్, రోడ్లు డ భవనాలు, నీటిపారుదల, మిషన్ భగీరథ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం తదితర శాఖల కార్యాలయాలు ఒకే ప్రాంగణంలో పనిచేయనున్నాయి. దీంతో ప్రజలు ఒక చిన్న పని కోసం పలుచోట్ల తిరగాల్సిన అవసరం లేకుండా అన్ని ప్రభుత్వ సేవలను ఒకేచోట పొందే అవకాశం కలుగుతుందని వివరించారు.జిం2 అంతస్తుల వారీగా కార్యాలయాల ఏర్పాటు విశాలమైన సమావేశ మందిరాలు, ఆధునిక కార్యాలయ గదులు, ప్రజల కోసం వేచిచూడే హాల్స్, పార్కింగ్, తాగునీరు, మరుగుదొడ్లు, దివ్యాంగులకు అనుకూల ర్యాంపులు, లిఫ్ట్ తదితర ఆధునిక సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నారు. అన్ని శాఖలు ఒకే ప్రాంగణంలో పనిచేయడం వల్ల ప్రభుత్వ అధికారుల మధ్య సమన్వయం మెరుగుపడి, ఫైళ్ల పరిష్కారం వేగవంతం కానుంది.ఈ సమీకృత మండల కార్యాలయ సముదాయం నిర్మాణం పూర్తయిన అనంతరం ఖమ్మం రూరల్ మండల ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ కానున్నాయి. ప్రజల సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు పారదర్శకమైన, సమర్థవంతమైన పరిపాలన అందుబాటులోకి వస్తుంది. ప్రభుత్వ సేవల నాణ్యతను పెంచుతూ, ప్రజాకేంద్రిత పరిపాలనకు ఈ ప్రాజెక్టు ఆదర్శంగా నిలవనుంది. అలాగే ఖమ్మం రూరల్ మండల అభివృద్ధిలో ఇది మరో కీలక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల తహసీల్దారు, ఆర్‌డబీ శాఖ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## 'రైతు నేస్తం' 100వ ఎపిసోడ్ వేడుకలు

**? టీ మీడియా జులై 28 ,కామేపల్లి:** మండల కేంద్రంలోని కామేపల్లి రైతు వేదిక నందు మంగళవారం 'రైతు నేస్తం' 100వ ఎపిసోడ్ కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు 'ఎల్ నినో' ప్రభావం, దాని వల్ల కలిగే వాతావరణ మార్పులపై అవగాహన కల్పించారు. వర్షాభావ పరిస్థితులను తట్టుకునేలా రైతులు వేసుకోవాల్సిన ప్రత్యామ్నాయ పంటల సాగు విధానాల గురించి సమగ్రంగా వివరించారు.క్రమం తప్పకుండా ఇప్పటివరకు నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమాలలో నిలకడగా, క్రమం తప్పకుండా పాల్గొన్న ఉత్తమ రైతులను అధికారులు, ప్రజాప్రతినిధులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.కార్యక్రమం అనంతరం రైతు వేదిక ప్రాంగణంలో విత్తన మేళా ఏర్పాటు చేశారు. రైతులకు అందుబాటులో ఉన్న వివిధ రకాల విత్తనాలు, వాటి నాణ్యత, రాయితీల వివరాలను అధికారులు రైతులకు స్పష్టంగా తెలియజేశారు.

?ఈ కార్యక్రమంలో కామేపల్లి గౌరవ సర్పంచ్, కామేపల్లి మండల తహశీల్దార్, ఎంపీడీవో, మండల వ్యవసాయ అధికారి ఏఈఓ లు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక రైతులు పాల్గొన్నారు.

## 87 సిలెండర్ల పట్టివేత

**టీ మీడియా, జూలై 28 ,కామేపల్లి:** అనుమతులు లేకుండా అక్రమంగా సరఫరా చేస్తున్న రెండు గ్యాస్ ఇల్లందుకు చెందిన రెండు ఏజెన్సీ లు లక్ష్మీ గ్యాస్ , తేజస్విని గ్యాస్ ఏజెన్సీలకు చెందిన 87 సిలెండర్లను జిల్లా సివిల్ సప్లై అధికారి (డి.ఎస్.వో) మల్లికార్జునరావు కామేపల్లి మండల పరిధిలోని పాత లింగాల గ్రామంలో మంగళవారం దాడులు చేసి 87 సిలెండర్లను స్వాధీనం చేసుకొని సాయి తిరుమల గ్యాస్ ఏజెన్సీకి తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతులు లేకుండా గ్యాస్ ఏజెన్సీలు గ్రామాల్లో తిరిగి సిలెండర్లను అమ్మకాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనల ప్రకారం వినియోగదారుల వద్ద నగదు తీసుకోవాలని లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వినియోగదారులు అందుబాటులో ఉన్న ఏజెన్సీ వద్ద గ్యాస్ తీసుకోవాలని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా లో భద్రాది కొత్తగూడెం జిల్లాకు చెందిన ఏజెన్సీలు అమ్మకాలు చేపడుతున్నారని నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిటి, ఆర్ఐ తదితరులు పాల్గొన్నారు.






## తహసీల్దార్ కార్యాలయ స్థలాన్ని పరిశీలించిన హౌసింగ్ పీడీ

**టీ మీడియా,జులై28,సింగరేణి(కారేపల్లి):** ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలో నూతన తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని హౌసింగ్ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ (పీడీ) శ్రీనివాస్ మంగళవారం పరిశీలించారు.ప్రభుత్వం రూ. 2.25 కోట్లతో తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని మంజూరు చేసిన నేపథ్యంలో నిర్మాణానికి అనువైన స్థలం,అవసరమైన మౌలిక వసతులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.అనంతరం మండలంలోని పలు గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి పనుల పురోగతి,నాణ్యతపై అధికారులకు సూచనలు చేశారు.ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ డీఈఈ జాగ్రం,తహసీల్దార్, ఎంపీవో రవీంద్ర ప్రసాద్,ఎంపీడీవో పద్మ,హౌసింగ్ ఏఈలు నాగేంద్ర,స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## ఏదులపురం మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాల జోరు

వ్యవహరిస్తున్నారనే కేవలం నోటీసులు పంపించి చేతులు దులుపుకుంటున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.పాఠశాల స్థలంలో అనుమతి లేని నిర్మాణాలుస్థానిక మున్సిపాలిటీ పరిధిలోని కొన్ని పాఠశాల (స్కూల్) ప్రాంగణంలో ఎటువంటి మున్సిపల్ అనుమతులు లేకుండా అక్రమంగా శాశ్వత నిర్మాణాలను వాణిజ్యం వ్యాపారాలు చేపడుతున్న విద్యాశాఖ అధికారులు సైతం తూతూ మంత్రం గా తనిఖీలు చేస్తున్నారని విద్యాసంస్థల పరిసరాల్లో భద్రతా ప్రమాణాలు పాటించాల్సి ఉండగా, నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణాలు చేస్తుండటంపై స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ఎల్ఆర్ఎస్ లేకుండానే కొత్త బంకులు మరోవైపు**

మున్సిపాలిటీలో కనీస లేఅవుట్ క్రమబద్ధీకరణ లేదా ఎలాంటి మున్సిపల్ పర్మిషన్లు లేకుండానే కొత్తగా వాణిజ్య బంకులు (దుకాణాలు/డబ్బాలు) వెలుస్తున్నాయి అన్న గుసగుసలు బస్సుమంటున్నయిప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎల్ఆర్ఎస్ లేని స్థలాల్లో ఎలాంటి నిర్మాణాలకు అనుమతి ఇవ్వకూడదు. కానీ, ఇక్కడ మాత్రం రాత్రికి రాత్రే కొత్త బంకులను ఏర్పాటు చేస్తూ వ్యాపారాలు ప్రారంభిస్తున్నారు. దీనివల్ల మున్సిపాలిటీకి రావాల్సిన ఆదాయానికి గండి పడటమే కాకుండా, రహదారులు, ఖాళీ స్థలాలు కబ్జాకు గురవుతున్నాయి

**అధికారుల ఉదాసీనతపై అనుమానాలు**

ఈ అక్రమ వ్యవహారాలన్నీ మున్సిపాలిటీ లో జరుగుతున్న సదరు మున్సిపల్ అధికారుల కళ్లెదుటే జరుగుతున్నప్పటికీ, వారు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక ఉన్న అంతర్యమేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఫిర్యాదులు చేసినా క్షేత్రస్థాయికి వచ్చి పరిశీలించకపోవడం వెనుక పెద్ద ఎత్తున అవినీతి జరిగి ఉండవచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఉన్నతాధికారులు స్పందించి, తక్షణమే విచారణ జరిపి అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని, బాధ్యులైన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని ప్రజలు వ్యక్తపరుస్తున్నారు.

## విస్తృతంగా దోమల నివారణ చర్యలు



**టీ మీడియా, జులై 28 కామేపల్లి:** మండల పరిధిలోని కెప్టెన్ బంజర గ్రామంలో సీజనల్ వ్యాధుల నివారణే ధ్యేయంగా గ్రామ సర్పంచ్ అరెమ్ అచ్చమ్మ గారి ఆధ్వర్యంలో దోమల నివారణ చర్యలు చేపట్టారు. అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ సిబ్బంది సహకారంతో గ్రామంలో నీరు నిల్వ ఉన్న గుంటలు, మురుగు కాలువల వద్ద దోమల నివారణ లిక్విడ్ పిచికారీ చేయించారు. వర్షాకాలంలో వ్యాపించే డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి ముప్పు నుండి గ్రామస్థులను కాపాడేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిల్వ నీరు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఇటువంటి చర్యలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**పీడీఎస్‌యూ**




**టీ మీడియా,జూలై 28,సింగరేణి(కారేపల్లి):**రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) రాష్ట్ర సహాయ కార్యదర్శి జె. గణేష్ డిమాండ్ చేశారు. మంగళవారం కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలలను 27 వేల నుంచి 4 వేలకే పరిమితం చేయాలనే ప్రతిపాదనను విరమించుకోవాలని కోరారు. విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్‌లు,పాఠ్యపుస్తకాలు అందించాలని అన్నారు. మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచి మహిళా సంఘాల ద్వారా నిర్వహించాలని,ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజులను నియంత్రించే చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు, ఎంఈఓ,డీఈఓ, లెక్చరర్ల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని,పెండింగ్ స్కాలర్‌షిప్‌లు,ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేసి జీఓ నంబర్లు 7, 8, 9లను రద్దు చేయాలని కోరారు. ఇంటర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడంతో పాటు అద్దె భవనాల్లో కొనసాగుతున్న పాఠశాలలు,హాస్టళ్లు,గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని అన్నారు. ప్రతి పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌లు,తాగునీరు,విద్యుత్,ఇంటర్నెట్,మరుగుదొడ్లు,వంట షెడ్లు వంటి మౌలిక వసతులు కల్పించాలని,విద్యార్థులకు ఉచిత రవాణా,బడి బస్సుల సౌకర్యం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ర్యాగింగ్,డ్రగ్స్ నిరోధక కమిటీలు,ఐసీసీ కమిటీలను ఏర్పాటు చేయాలని,విద్యాహక్కు చట్టాన్ని పూర్తిగా అమలు చేసి పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత ప్రవేశాలు కల్పించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలైన విద్యా భరోసా కార్డులు,ఉచిత ల్యాప్‌టాప్‌లు అందించాలని,రాష్ట్రంలో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని,జాతీయ విద్యా విధానం ( ఎన్ ఈ పి-2020)ను తెలంగాణలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ మండల నాయకులు శ్రీహరి,రిషి,విజయ్,చరణ్,లోకేష్,కీర్తన,సోనీ,హర్షిని తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

**టీ మీడియా, జులై 28 ,కామేపల్లి:** ఖమ్మం జిల్లా కామేపల్లి మండల పరిధిలోని సాతానిగూడెం గ్రామంలో మంగళవారం అఖిల కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ భూక్య రెడ్యా ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

అనంతరం కంటి వైద్య నిపుణులు గ్రామస్థులకు, రోగులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులను మరియు కంటి అద్దాలు పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఇలాంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


## ఆరుతడి పంటలను సాగు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి, ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు సంప్రదాయ పద్ధతులకు మాత్రమే పరిమితం కాకుండా శాస్త్రీయ విధానాలను అనుసరించాలని సూచించారు. రైతులకు నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకే జిల్లాలో అన్ని మండలాల్లో సమావేశాలు నిర్వహించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తల సూచనల మేరకు స్వల్పకాలిక, తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు.రైతులు ఆరుతడి పంటలతో పాటు ఉద్యాన పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ఇటీవల కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురిసినప్పటికీ మొత్తం వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అవసరమన్నారు. వర్షాలు కురుస్తున్నాయని భావించి నీటిని పూర్తిగా సాగుకు విడుదల చేస్తే, తరువాతి దశలో వర్షాలు తగ్గిన పరిస్థితిలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంటుందని తెలిపారు. వాతావరణ శాఖ సమాచారం ప్రకారం ఈ ఏడాది సాధారణం కంటే వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని, ఇప్పటికే జిల్లాలో వర్షపాతం గణనీయంగా తగ్గిందని పేర్కొన్నారు. గత అనుభవాల కంటే భిన్నమైన పరిస్థితులు నెలకొన్నందున రైతులు ఆలోచించి పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం ప్రాజెక్టుల్లో నీటి నిల్వలను తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని దశలవారీగా వినియోగిస్తూ ఉన్నామని, ఇరిగేషన్ శాఖతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ రైతులకు సాధ్యమైనంత మేర సహకారం అందిస్తామని తెలిపారు. వాతావరణ శాఖ అంచనాలు, నీటి లభ్యత, వ్యవసాయ శాఖ అధికారుల సూచనలను అనుసరించి పంటల సాగు చేపడితే రైతులు తక్కువ పెట్టుబడితో మెరుగైన దిగుబడులు, అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తీరణ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మిరప నర్సరీలలో నాణ్యతా రాహిత్యం

**-అనుమతులు లేకుండానిర్వహణ**

**-తీవ్రంగా నష్టపోతున్న రైతన్నలు**



**టీ మీడియా ,జూలై 28,కామేపల్లి:**మిరప సాగు సీజన్ ప్రారంభమైన వేళ మండల పరిధి గ్రామీణ ప్రాంతాల్లో వెలుస్తున్న ప్రైవేట్ మిరప నర్సరీలు యదేచ్ఛగా మండల పరిధిలో ఎలాంటి "నాల " అనుమతులు తీసుకోకుండానే ప్రైవేట్ వ్యక్తులు యథేచ్ఛగా మిర్చి నర్సరీలను నిర్వహిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవసాయ భూమిని వాణిజ్య అవసరాలకు ఉపయోగిస్తూ ప్రభుత్వ రాబడికి భారీగా గండి కొడుతున్నా, సంబంధిత రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉద్యానవన శాఖ (ఆర్టికల్చర్) అధికారుల తనిఖీలు, పర్యవేక్షణ పూర్తిగా కరువయ్యాయని రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నర్సరీ యజమానులు ఎలాంటి విత్తనాలు వాడుతున్నారు? అవి ప్రమాణాలకు లోబడి ఉన్నాయా లేదా? అనే విషయాన్ని అధికారులు పట్టించుకోకపోవడంతో రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతోంది.

**నాసిరకం విత్తనాలు.. నకిలీ నారు భయం**

లక్షలాది రూపాయలు వెచ్చించి నారు కొనుగోలు చేస్తున్న రైతులకు చివరికి నిరాశే మిగులుతోంది. నర్సరీ నిర్వాహకులు అనుమతి లేని, నాసిరకం విత్తనాలను ఉపయోగిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనివల్ల పొలాల్లో నాటిన కొద్ది రోజులకే నారు కుళ్లు తెగులు, వైరస్ బారినపడి ఎండిపోతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**తనిఖీలు చేయని ఉద్యానవన శాఖ**

నిబంధనల ప్రకారం ప్రైవేట్ నర్సరీలలో వాడే విత్తన ప్యాకెట్లు, వాటి బిల్లులు, నాణ్యత ప్రమాణాలను ఉద్యాన శాఖ అధికారులు క్రమం తప్పకుండా పరిశీలించాలి. కానీ క్షేత్రస్థాయిలో ఎలాంటి తనిఖీలు నిర్వహించకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యం నర్సరీ నిర్వాహకులకు వరంగా మారింది.

**రైతుల డిమాండ్**

వెంటనే మండల పరిధిలోని అన్ని ప్రైవేట్ మిరప నర్సరీలపై ఆర్టికల్చర్ అధికారులు దాడులు నిర్వహించి విత్తన రికార్డులను పరిశీలించాలి. నాసిరకం విత్తనాలతో రైతులకు నారు విక్రయించే నర్సరీ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

### ప్రధానితో ముఖాముఖీలో

## ఎస్‌బీఐటీ విద్యార్థులు



**టీ మీడియా , జులై 28, ఖమ్మం :**స్వర్ణ భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (యస్.బి.ఐ.టి.) ఖమ్మం విద్యార్థులు మరోసారి విశిష్టమైన గుర్తింపు పొందారు. వికసిత్ భారత్-2047 కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మై భారత్ కార్యక్రమం ద్వారా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ముఖాముఖి సంభాషించే అరుదైన అవకాశానికి ఖమ్మం జిల్లా తరఫున యస్.బి.ఐ.టి.కి చెందిన 10 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ అరుదైన అవకాశం విద్యార్థులకు దేశ నిర్మాణంలో యువత పాత్ర, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యతలు మరియు భారతదేశ అభివృద్ధి దిశగా తమ ఆలోచనలను పంచుకునే గొప్ప వేదికగా నిలిచింది. ఖమ్మం జిల్లా తరఫున ఎంపిక కావడం యస్.బి.ఐ.టి.కి ఎంతో గర్వకారణమని కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి విద్యార్థులను అభినందిస్తూ, విద్యార్థులు విద్యలోనే కాకుండా సహపాఠ్య, సామాజిక సేవ, నాయకత్వం మరియు జాతీయ స్థాయి కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొనాలని కళాశాల ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తోందన్నారు. ఇటువంటి అవకాశాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, దేశాభివృద్ధికి తమ వంతు బాధ్యతను గుర్తించేలా చేస్తాయని ఆయన పేర్కొన్నారు. యస్.బి.ఐ.టి. సంస్థ నాణ్యమైన విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధి, పరిశోధన, ఆవిష్కరణలు, పరిశ్రమలతో అనుసంధానం, విలువల ఆధారిత విద్య మరియు సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ, దేశానికి సేవ చేసే ఉత్తమ పౌరులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తోందని కళాశాల వైస్ ఛైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డా॥ జి. రాజ్‌కుమార్ అభినందించి తమ విద్యార్థులకు ఈ సదవకాశాన్నిచ్చిన ఖమ్మం కలెక్టర్ దివాకర, జిల్లా యువ అధికారి యమ్. వెంకట్ రాంబాబు కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతి..!

**టీ మీడియా జులై 28 ,కొత్తగూడెం** : కాకర్ల ప్రభుత్వ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడి (గ్రేడ్) గా పనిచేస్తున్న చింతలపూడి యుగంధర్ (55) గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. స్థానిక సుజాతనగర్ నివాసం ఉంటున్న ఆయన పాఠశాల విధులు ముగించుకుని, బైక్‌పై ఇంటికి వస్తుండగా అనుకోకుండా గుండెపోటు వచ్చింది. ఆస్పత్రికి తరలించినా అప్పటికే యుగంధర్ మరణించినట్టు వైద్యులు తెలిపారు.

ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయుడిగా రోజూ విధులకు వెళ్లి వచ్చే చింతలపూడి యుగంధర్ హఠాత్తుగా కన్నుమూశారు. మంగళవారం సాయంత్రం ఆయన విధులు ముగించుకొని బండిపై ఇంటికి వస్తుండగా.. డేగలమడుగు ఆంజనేయస్వామి గుడి వద్ద గుండెనొప్పి వచ్చి కిందపడిపోయాడు.